
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ
# జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శుక్రవారం 06-02-2026 సంపుటి :02 సంచిక : 119 పేజీలు :02 వెల : 3.00


# సీఎం రేవంత్ భాష

## అరాచకాల పై మేధావులు స్పందించాలి

మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని హరీశ్ రావు ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు.




హైదరాబాద్, ఫిబ్రవరి 05: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు.

2

# ప్రచార హోరు

## దావత్‌ల జోరు



**ఎన్నికల వేళ మందు, విందుతో ఓటర్లకు గాలం**

**పోటాపోటీగా అభ్యర్థుల ఖర్చు**

**అభివృద్ధికంటే తాయిలాలకే పెద్దపీట**

**కళకళలాడుతున్న వార్డులు**

**ప్రజా సమస్యలు పక్కకు..!**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ కూడా పూర్తైంది. అలాగే పోటీలో ఉన్న అభ్యర్థలు జాబితా వెల్లడైంది. ఈ ప్రక్రియ పూర్తవగా ఆక ప్రచారాల హోరు జోరందుకుంది. అలాగే 'విందు' రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి.

2

# హైకోర్టు కీలక తీర్పు





తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 నియామకాలపై కీలక తీర్పు ఇచ్చింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం రద్దు చేసింది.గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# రాజకీయాల్లో డబ్బుతో కాదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుందని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు.

2



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



# ప్రచార హోరు దావత్‌ల జోరు

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ కూడా పూర్తింది. అలాగే పోటీలో ఉన్న అభ్యర్థులు జాబితా వెల్లడైంది. ఈ ప్రక్రియ పూర్తవగా ఆక ప్రచారాల హోరు జోరందుకుంది. అలాగే 'విందు' రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి.

ఎన్నికల వేళ మందు, విందుతో ఓటర్లకు గాలం
పోటాపోటీగా అభ్యర్థుల ఖర్చు
అభివృద్ధికంటే తాయిలాలకే పెద్దపీట
కళకళలాడుతున్న వార్డులు
ప్రజా సమస్యలు పక్కకు..!

మెదక్: మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో రాజకీయ చిత్రం రోజుకో మలుపు తిరుగుతున్నది. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు మల్లగుల్లాలు పడుతున్నారు. హామీలకే పరిమితం కాకండా నేరుగా ఓట్లను ఆకర్షించే వ్యూహాల వైపు ప్రచారం మళ్లింది. పట్టణాల్లోని కాలనీలలో వార్డుల వారీగా స్లమ్ ఏరియాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్నారు. బియ్యం, నూనె, పప్పులు, చక్కెర వంటి సరుకులతో పాటు కొన్ని చోట్ల ప్రత్యేక ప్యాకెట్లుగా ఓటర్ల ఇళ్లకు చేరుతున్నాయన్న ప్రచారం సాగుతోంది. బహిరంగంగా కాకండా రహస్యంగా పంపిణీ జరగడం గమనార్హం. ప్రత్యర్థి పార్టీలపై పైచేయి సాధించాలన్న లక్ష్యంతో అభ్యర్థులు ఖర్చులకు వెనకాడడం లేదు. మహిళలు, పేదలు, యువ ఓటర్లే టార్గెట్‌గా వ్యూహాలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు దారితీస్తున్నదనే ఆరోపణలు వస్తున్నాయి.

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు..

ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో భాగంగా దావత్‌లు, నిత్యావసర సరుకుల పంపిణీ జోరుగా సాగుతోంది. పట్టణాలు, కాలనీల్లో సాయంత్రం వేళల్లో డాబాలపై మందు బాటిళ్లతో కిట్టీ పార్టీలు ప్రారంభమయ్యాయి. వార్డుల వారీగా ప్రచారాలు ఊపందుకున్నాయి. కొన్ని వార్డుల్లో అభ్యర్థులు చికెన్, మటన్, మందుతో దావత్‌లు ఇస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రత్యర్థుల కంటే ముందుండాలన్న తపనతో అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి భారీగా ఖర్చు చేస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో జన సమూహాల్లో విందులు ఏర్పాటు చేస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి, ఓటు మనదే.. అభ్యర్థి మనవాడే అన్న భావనను కల్పించేందుకు ఈ దావత్‌లు ఉపయోగపడుతున్నాయన్న చర్చ జరుగుతోంది. ఎన్నికల అభ్యర్థులు యువత, మహిళలే లక్ష్యంగా ప్రత్యేక వ్యూహాలు అమలుచేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో అభివృద్ధి హామీల కంటే దావత్‌లు, పంపిణీలే ప్రచారానికి ప్రధాన ఆయుధంగా మారినట్లు కనిపిస్తోంది. ప్రత్యర్థులతో పోటీపడి ఖర్చుకు వెనకాడకండా అభ్యర్థులు అడుగులు వేస్తున్నారు. ప్రజాప్రతినిధుల చట్టం-1951 (ఆర్‌ఈపీ యాక్ట్) సెక్షన్ 123 ప్రకారం ఓటర్లకు డబ్బు బహుమతులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం నేరం. విందులు, దావత్‌లు, బహిరంగంగా లేదా రహస్యంగా పంపిణీలు చేయడం నిషేధం. భారతీయ న్యాయసంహిత కింద కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. అక్రమ ప్రలోభాలకు పాల్పడినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం. కొన్ని సమయాల్లో తీవ్ర ఉల్లంఘనలపై నామినేషన్ రద్దు చేయవచ్చు. అంతేనా నేర తీవ్రత ఆధారంగా జైలు శిక్షకు అవకాశం ఉందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

# సీఎం రేవంత్ భాష, అరాచకాలపై మేధావులు స్పందించాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 05:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన కుర్చీని కాపాడుకోవటానికి బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇచ్చారని చెప్పారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేదన్నారు. పగ ప్రతీకారాలు తప్ప పాలన మీద దృష్టి లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చావో ప్రెస్ క్లబ్‌లో చర్చ పెడదామా? అంటూ సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్ విసిరారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత అయినా మారాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీశ్ రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డి మారతారన్న నమ్మకం తనకు లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# రాజకీయాల్లో డబ్బుతో కాదు



రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుందని వారికి స్పష్టం చేశారు.కరీంనగర్, ఫిబ్రవరి 05: రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు.పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్దిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

తెలంగాణ హైకోర్టు గ్రూప్ 1 నియామకాలపై కీలక తీర్పు ఇచ్చింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం రద్దు చేసింది.గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది.గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక






# డబ్ల్యూపీఎల్-2026

## రాణించిన జెమీమా ఢిల్లీ స్కోర్ 203

డబ్ల్యూపీఎల్-2026 ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడతున్నాయి. వడోదర వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి.. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 203 పరుగుల భారీ స్కోర్ చేసింది.స్పోర్ట్స్ డెస్క్: డబ్ల్యూపీఎల్-2026 ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ణవశ్రీష్ట్రఅ ఝుజాఝ్ఘుశ్రీం జం =జదీ) తలపడతున్నాయి. వడోదర వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన ఢిల్లీ మొదట బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్స్ 203 పరుగులు చేసింది. కెప్టెన్ జెమీమా(57) అర్ధ సెంచరీతో ఆకట్టుకుంది. అలానే లారా వోల్వార్ట్(44), లిజెల్ లీ(37), చినెల్లే హెన్రీ(35),షఫాలీ వర్మ(20) కూడా రాణించడంతో ఢిల్లీ భారీ స్కోర్ చేసింది. ఇక ఆర్సీబీ బౌలర్లలో సయాలీ సత్ఘరే, అరుంధతి రెడ్డి, నాడిన్ డి క్లర్క్ తలో వికెట్ సాధించారు.
ఢిల్లీ ఓపెనర్లరు లిజెల్ లీ, షఫాలీ వర్మలు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్(57) బెంగళూరు బౌలర్లపై విరుచకుపడింది. అయితే 72 పరుగు వద్ద లీ పెవిలియన్ చేరింది. అయినా జెమీమా(జీవఎఱఎఝుష్ట్ర =శీఎతీఱస్త్రబవం) తన దూకుడును తగ్గించలేదు. ఈ క్రమంలో లారా వోల్వార్ట్‌తో కలిసి 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. 148 పరుగుల వద్ద మూడో వికెట్ గా జెమీమా.. సయాలీ బౌలింగ్‌లో నాడిన్ క్లర్క్ కు క్యాచ్ ఇచ్చి ఔటైంది.
చివర్లో లారా, హెన్రీ బెంగళూరు బౌలర్లకు చుక్కలు చూపించారు. వీరిద్దరూ దూకుడుగా ఆడటంతో ఢిల్లీ 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. హెన్రీ 15 బంతుల్లో 35 పరుగులు చేసిందంటే.. ఏ రేంజ్ లో చెలరేగిందో అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా కప్ కొట్టాలనే కసితో ఢిల్లీ మంచి స్కోర్‌నే బెంగళూరు ముందు ఉంచింది. బెంగళూరు బౌలర్లు ఎవ్వరూ ఆశించిన మేర రాణించలేదు. ఢిల్లీ బ్యాటర్ల వికెట్ తీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.






# సినిమాలు తక్కువ గాసిప్స్ ఎక్కువ

నేటి కాలంలో వెండితెరపై సక్సెస్ సాధించడం ఒక ఎత్తైతే.. సోషల్ మీడియాలో, వార్తల్లో నిలవడం మరో ఎత్తు. సినిమాల కంటే ఎక్కువగా గాసిప్స్‌తోనే ఫేమస్ అవుతున్న హీరోయిన్లు ఈ మధ్యకాలంలో చాలామందే కనిపిస్తున్నారునేటి కాలంలో వెండితెరపై సక్సెస్ సాధించడం ఒక ఎత్తైతే.. సోషల్ మీడియాలో, వార్తల్లో నిలవడం మరో ఎత్తు. సినిమాల కంటే ఎక్కువగా గాసిప్స్‌తోనే ఫేమస్ అవుతున్న హీరోయిన్లు ఈ మధ్యకాలంలో చాలామందే కనిపిస్తున్నారు. అందులో ఒకరు మన మృణాల్ ఠాకూర్(వీతీబఖుశ్రీ ూఖ్రుఎబతీ). ఒకవైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు తన పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన రూమర్లతో నిత్యం ట్రెండింగ్‌లో ఉంటోంది ఈ ముద్దుగుమ్మ. అసలు మృణాల్ చుట్టూ తిరుగుతున్న ఆ గాసిప్స్ ఏంటి..?హిందీ సీరియల్స్‌తో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన మృణాల్, 'సూపర్ 30' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కానీ, ఆమెకు అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం టాలీవుడ్ సెన్సేషన్ 'సీతారామం'. ఈ సినిమాతో తెలుగు కుర్రాళ్ల కలల యువరాణిగా మారిపోయింది. ఆ తర్వాత 'హాయ్ నాన్న' వంటి సినిమాలతో తన నటనకు మంచి మార్కులు పడ్డాయి. అయితే, 'ఫ్యామిలీ స్టార్' ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయినా, మృణాల్ ఇమేజ్‌కు మాత్రం ఎలాంటి ఢోకా కలగలేదు. ప్రస్తుతం అడివి శేష్‌తో 'డెకాయిట్' మూవీతో పాటు దుల్కర్ సల్మాన్‌తో ఒక ప్రాజెక్ట్ చేస్తోంది. సినిమాల విషయంలో మృణాల్ కాస్త స్లోగా ఉన్నప్పటికీ, గాసిప్స్ విషయంలో మాత్రం స్పీడు తగ్గించడం లేదు.

గతంలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌తో ఈమె ప్రేమలో ఉందంటూ ఓ పెద్ద చర్చే నడిచింది. వీరిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ కావడంతో, టాలీవుడ్ నుండి బాలీవుడ్ వరకు అందరూ ఇదే విషయం గురించి మాట్లాడుకున్నారు. అయితే, ఈ వార్తలపై మృణాల్ స్పందిస్తూ.. ధనుష్ తనకు కేవలం ఒక మంచి స్నేహితుడు మాత్రమే అని క్లారిటీ ఇవ్వడంతో ఆ రూమర్లకు చెక్ పడింది. అయినప్పటికీ, ఆ గాసిప్ మృణాల్‌కు ఫుల్ పబ్లిసిటీని తెచ్చిపెట్టింది. ధనుష్ వ్యవహారం సద్దుమణిగింది అనుకునేలోపే.. ఇప్పుడు బాలీవుడ్ యంగ్ హీరో సిద్ధార్థ్ చతుర్వేదితో మృణాల్ ఎఫైర్ నడిపిస్తోందనే వార్తలు బి-టౌన్‌లో షికారు చేస్తున్నాయి.వీరిద్దరూ క్లోజ్‌గా కనిపిస్తున్నారని, త్వరలోనే ఏదో ఒక ప్రకటన వచ్చే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. మరి ఇది పబ్లిసిటీ స్టంటా లేదా నిజంగానే వీరి మధ్య ఏదైనా ఉందా అనేది కాలమే నిర్ణయించాలి. ఏదేమైనా, సినిమాల కంటే కూడా ఈ తరహా ప్రచారాలే ఆమెకు సోషల్ మీడియాలో మరింత బూస్టప్ ఇస్తున్నాయి. ప్రస్తుతం మృణాల్ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ, క్రేజ్ విషయంలో మాత్రం టాప్‌లో ఉంది. ఏదో ఒక విధంగా వార్తల్లో నిలుస్తూ తన ఇమేజ్‌ను కాపాడుకుంటోంది. మరి డెకాయిట్ సినిమాతో మృణాల్ మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కుతుందో లేదో చూడాలి.






# పీఆర్ దారి తప్పింది

## వారికి నిద్ర ఎలా పడుతుంది

బాలీవుడ్‌లో పీఆర్ వ్యవస్థ హద్దులు దాటుతోందని రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలు. ఒకరిని ప్రొమోట్ చేయడానికి మరొకరిని తక్కువ చేయడం మంచిది కాదన్నారు.బాలీవుడ్‌లోని పబ్లిసిటీ సంస్కృతి ఒకప్పటితో పోలిస్తే చాలా మారిపోయిందని రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. ఒకరిని తరచూ వార్తల్లో ఉంచడం కోసం మరొకరిని తక్కువ చేసి చూపే ఆ ధోరణి మంచిది కాదని ఇటీవలే ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు'ప్రచారం అందరికీ అవసరమే. తరచూ హెడ్‌లైన్స్‌లో ఉండాలని నటీనటులపై ఒత్తిడి ఉంటుంది. మనం చేసే పనే మనమేంటో చెప్పాలి అని నేను నమ్ముతాను. కానీ చేసే పని కంటే ప్రచారంతోనే అందరి దృష్టిని ఆకర్షించాలి అని అక్కడి పీఆర్ వ్యవస్థ ప్రయత్నిస్తోంది. ప్రచారం కోసం హద్దులెందుకు దాటాలి? అయినా ఒకరిని హైలైట్ చేయడానికి ఇతరులపై వ్యతిరేకతను ఎందుకు ప్రచారం చేయాలి.ఇలా చేసేవారికి నిద్ర ఎలా పడుతుంది అని ఆలోచిస్తుంటాను. మనం చేసే మంచి పనులే మనకు అవకాశాలు తెచ్చి పెడుతుంటాయని నేను భావిస్తాను. దేవుడు అంతా చూస్తుంటాడు. అలాగే నటీనటులు బయటకు వచ్చినప్పుడల్లా వారి అనుమతి లేకుండా ఫొటోగ్రాఫర్లు క్లిక్‌మనిపించడం ఇబ్బందిగా ఉంటుంది' అని రకుల్ చెప్పారు. ప్రస్తుతం 'పతీ పత్నీ ఔర్ ఓ దో' చిత్రంలో నటిస్తున్నారు రకుల్.

